# కర్నూలు I నంద్యాల వార్త

24 జూన్, 2024 | సోమవారం | పేజీలు 4


# కర్నూలు జిల్లా కలెక్టరుగా.. రంజిత్ బాష



**కర్నూలు హాస్పిటల్, జూన్ 23, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాకు కొత్త కలెక్టరుగా పి రంజిత్ బాషాను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇక్కడ పనిచేస్తున్న ప్రస్తుత కలెక్టరు డా.జి. సృజన ఎన్టీఆర్ జిల్లాకు బదిలీ చేశారు. కర్నూలు జిల్లా కలెక్టరుగా రానున్న రంజిత్ బాషా ప్రస్తుతం బాపట్ల జిల్లా కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన స వ్స్థలం ఉమ్మడి కర్నూలు జిల్లా నందికోట్కూరు ఈయన 2007 గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. తొలిత కడప ఆర్డీఓగా, తరువాత గుడివాడ ఆర్డీఓగా, సిసిఎల్, పిడిసి ఎంమ్మార్వోగా విధులు నిర్వహించారు. 2018 ఫిబ్రవరిలో ఐఏఎస్‌గా పదోన్నతి పొందారు. విజయవాడ నగర కమిషనర్, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంటు డైరెక్టరుగా, కృష్ణాజిల్లా కలెక్టరుగా పనిచేశారు. రాష్ట్ర విభజన తరువాత టిడిపి ప్రభుత్వంలో అనాడు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన నారా లోకేష్ ఓఎస్డీగా కూడ బాధ్యతలు నిర్వహించారు. గత ఏడాది ఏప్రిల్ 15 బాపట్ల జిల్లా తొలి కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా కలెక్టరుగా డా.జి.సృజన 2007 ఏప్రిల్ 7 నియమించారు. అంతకు ముందు ఆమె గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ కమిషనరుగా పనిచేసి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో సక్సెస్‌పుల్ అఫీసరుగా పేరుగాంచి నిక్కచ్చిగా వ్యవహరిస్తు పేరుతెచ్చుకున్నారు.

# ఎద్దుల పారువేటలో.. వైసిపి,టిడిపి వర్గీయుల ఘర్షణ..!

**- ఐదుమందికి గాయాలు - కేసు నమోదు చేసిన పోలీసులు**

మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని సోళహళ్ళి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా జరిగిన ఎద్దుల పారువేటలో వైసిపి,టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది.ఇందులో ఇరువర్గాల వారికి గాయాలయ్యాయి.ప్రస్తుతం ఇరువర్గాల వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో..




**సోళహళ్ళి(మంత్రాలయం), జూన్ 23, ప్రభాతవార్త:** శుక్రవారం ఎరువాక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఎద్దులను పరిగెత్తించారు. ఇందులో గ్రామానికి చెందిన ఓ పార్టీ వర్గంవారి ఎద్దు విజయం సాధించడంతో మనసులో ఉంచుకున్న మరోపార్టీ వ్యక్తులు శనివారం ఉదయం మా ఎద్దుకు ఎందుకు అడ్డం వచ్చావంటూ టిడిపికి చెందిన బోయ కేతన్నను వైసిపి వర్గంవారు బోయ శేఖర్, మల్లికార్జున, నరసింహులు రాళ్ళతో దాడిచేశారు. ఇది గమనించిన టిడిపి వర్గీయులైన రాముడు, హనుమంతు ,వీరాంజినేయులు అనువారు వైసిపి వర్గీయులపై దాడిచేశారు. కొద్దిసేపు ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న సిఐ ఎరిషావలి తమ సిబ్బందితో సౌళహళ్ళి గ్రామం చేరుకొనిఇరువర్గాల గొడవను ఆపివేశారు. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన కేతన్న, వీరేష్, రామాంజినేయులు, రాముడు, లక్ష్మి తదిర ఐదుమందికి గాయాలయ్యాయి. గాయాలపాలైన వ్యక్తులను మెరుగైన వైద్యం నిమిత్తం ఆదోని, ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలో.. ఫీజుల దోపిడి..!

- పుస్తకాల కొనుగోలుపై నిషేదం ఎక్కడా
- ప్రవేట్ స్కూలు యాజమాన్యులు చెప్పిందే కొనుగోలు చేయాలి
- ఆత్మకూరు ప్రవేట్ స్కూలులో విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటం
- విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పోడుస్తు విచ్చలవిడిగా పాఠశాలలో విక్రయాలు
- ప్రవేట్ పాఠశాలలో నడిచే పిట్‌నెస్ లేని వాహనాలపై తనీఖీలు ఉల్లకేనా..?

**ఆత్మకూరు ప్రభాతవార్త:**




ఆత్మకూరు ప్రాంతంలోని కొన్ని ప్రవేట్ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిపామ్, బూట్లు, బెల్టు, ఇతర సామాగ్రి అంతా విక్రయాల వ్యాపారం ఉపందుకుందని చెప్పవచ్చు. చెప్పిన సమయానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాలలో పుస్తకాల కొనుగోలు చేయకపోతే ప్రవేట్ పుస్తకాల షాఫ్‌లలో విద్యార్థులు చదివే పాఠ్యపుసకాలను కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్పవచ్చు. కొన్ని ప్రవేట్ పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేని పరిస్థితి నెలకొంటుంది. తరగతుల గదులు సుదూరా ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం, కొన్ని పాఠశాలలో కల్పించిన్నప్పటికి మరి కొన్ని పాఠశాలలో ఆటోలలో విద్యార్థులను ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులను బస్సులలో పంపించేందుకు ప్రతినెలకు పీజు దోపిడి అధికమైందని చెప్పవచ్చు. ప్రస్తుతం 2024 - 25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల భవిష్యత్‌కు అడుగడుగున ప్రవేట్ పాఠశాలలో పీజుల మోత మోగిస్తున్నారని విద్యార్థు తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. 1వతరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌తో పాటు కొనుగోలు చేయాలంటే దాదాపుగా విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.10వేలు ఖర్చు అవుతున్నట్లు సమాచారం. టైలర్ దగ్గరకు వెళ్లితే చిన్న, పెద్ద తేడా లేకుండా స్కూలు యూనిపామ్‌లకు ఏకంగా రూ.600లు తీసుకుంటున్నారు. బస్సుకు 3నెలల ముందే పీజులు కట్టించుకుంటున్నారు. ఇలా చెబుకుంటూ పోతే ప్రవేట్ పాఠశాలలో ఆ సౌకర్యాలు ఎక్కువ మౌళిక సదుపాయాలు తక్కువ అని చందంగా మారిందని చెప్పవచ్చు. మరికొన్ని ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు సరైన సమయంలో మరుగుదొడ్లు లేని పరిస్థితి కూడా నెలకొందని చెప్పవచ్చు. వేలకు వేల రూపాయాలు ఫీజులు వసూలు చేస్తూ కార్పోరేట్ తరహాలో చదువులు కొనుగోలు చేసి నేడు మధ్యతరగతి కుటుంబాలు విద్యను అభ్యశించాల్సిన దుస్థితి నెలకొందని పలు విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. పీజుల దోపిడిని నివారించి మద్యతరగతి, నిరుపేద విద్యార్థులకు


• వివరాలు 2లో


ప్రస్తుతం విద్యారంగంలో మద్యతరగతి పేద కుటుంబాలు కార్పోరేట్ చదువులను చదవాలని చూస్తే తల్లిదండ్రుల జేబులు ఖాళీ కావాల్సిందేనని చెప్పవచ్చు. ప్రవేట్ పాఠశాలలో యుకేజి నుంచి పదోతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫీజుల దోపిడి అధికంగా వసూలు ..!



## రూ.20 కోట్ల విలువైన పాఠశాల అస్తుల..
# స్వాధీనానికి విశ్వప్రయత్నం?

- ఎయిడెడ్ పాఠశాల అస్తుల కోసం..
- జిల్లాలో కానాల.. సిమెంటు నగర్ పాఠశాలల పరిస్థితి

**నంద్యాల విద్య, జూన్ 23, ప్రభాతవార్త:** జిల్లాలో విద్యావ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. టిడిపి ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎయిడెడ్ పాఠశాలల దుస్థితి అధ్వానంగా మారిపోయింది. జిల్లాలో నంద్యాల మండలం కానాల గ్రామంలోని ఎయిడెడ్ సంస్కృత పాఠశాల, బేతంచెర్ల మండలంలోని పాణ్యం సిమెంటు ఉన్నత పాఠశాలకు సంబంధించిన బడి మూసివేసి అక్కడున్నటువంటి ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎన్నికలకు ముందే ప్రభుత్వం అదేశించింది. ఎన్నికల కోడ్ రావడంతో ఈ కౌన్సిలింగ్ ఆగింది. జీఓనం.50 ప్రకారం ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యం, బడి అస్తులు, ఉపాధ్యాయులను ప్రభుత్వానికి అప్పగించాలి. లేదా అస్తులు పెట్టుకొని ఉపాధ్యాయులను మాత్రమే ప్రభుతా ్వనికి సరెండర్ చేయాలి. జీఓ నం.50 ప్రకారం పాణ్యం సిమెంట్ ఎయిడెడ్ పాఠశాల అస్తులను 2021 సంవత ్సరంలో ప్రభుత్వానికి స్వాధీనం చేయడం జరిగింది. కానీ అందుకు విరుద్ధంగా జీఓనం.50ని పక్కనపెట్టి ఎన్నికలకు ముందు మార్చి నెలలో జీఓనం.19, 20, 21లను ప్రభుత్వం జారీచేసింది. ఉపాధ్యాయులను మాత్రమే ఈ జీఓల ప్రకారం సరెండర్ చేసేవిధంగా ప్రయత్నం జరిగింది. ఎన్నికల కోడ్‌కు ఒకరోజు ముందే ఈ జీఓలు విడుదల కావడం విశేషం. ఉపాధ్యాయులను కౌన్సిలింగ్‌నిర్వహించి బయటకు పంపే ప్రయత్నం చేసి పాఠశాల ఆస్తులను నేడు మార్కెంటింగ్‌లో ప్రకారం సుమారు రూ.20 కోట్ల ఆస్తి స్వాధీనానికి ప్రయత్నాలు జరిగాయి. ఈవిషయంపై ఓ ప్రజాప్రతినిధి ప్రవేశంతో మొత్తం ప్రక్రియ అగిపోయింది. ఆ ప్రజాప్రతినిధి విద్యాశాఖ మంత్రికి కూడ ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. ఈమొత్తం ప్రక్రియపై ఫైల్ నడిపినవారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నట్లు తెలుసో ్తంది. ఈవిషయంపై జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా పాణ్యం సిమెంట్ ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించి విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని అక్కడ పాఠశాల అవసరమని డోన్ ఎమె ్మల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి కూడ ఈ పాఠశాల విషయం చర్చించారని ఈపాఠశాలను ప్రస్తుతం అక్కడే నడుపుతున్నామని విద్యార్థులకు సబంధించి మధ్యాహ్నభోజనం, దుస్తులు వారికి రావాల్సిన కిట్‌లను కూడ సరఫరా చేశామని తెలిపారు. కానాల గ్రామంలో టీచర్ల కౌన్సిలింగ్‌ను మీరే స్వయంగా నిర్వహించారన్న ప్రశ్నకు నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లోని సర్వీసు మ్యాటర్లకు సంబంధించి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కె శామ్యూల్ ఉత్తర్వులు ఇవాల్సి ఉంటుందని ఆయన అనుమతి మేరకే నంద్యాల జిల్లా కానాల ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు కౌన్సిల్ నిర్వహించి కె శామ్యూల్ పేరుమీదనే ఉత్తర్వులు ఇచ్చినట్లు డిఈఓ తెలిపారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పాఠశాలను అక్కడే ఖచ్చితంగా ఉంచాలని ఎలాంటి మార్పులు జరగరాదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులను అదేశించినట్లు డిఈఓ తెలిపారు.

# ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు.. అండగా ఉంటాం..!

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌శాఖ మంత్రి టీజీ భరత్**






**కర్నూలు విద్య, జూన్ 23, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని నంద్యాల రోడ్డులో ఉన్న టీజీ లక్ష్మీ వెంకటేష్ వాసవి వైశ్య హాస్టల్ నూతన ప్రారంభోత ్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఆర్యవైశ్యులు అంటే రోశయ్య తరువాత టీజీ వెంకటేష్ గుర్తుకువస్తారని తెలిపారు. ఆర్యవైశ్యులకు మంచిచేసేందుకు తాము ఎప్పుడు సిద్దంగా ఉంటామని విద్యాదానం ఎంతో గొప్పదన్నారు. వైశ్య హాస్టల్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ టీజీవి సంస్థల తరుపున దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తునే ఉన్నట్లు టీజీ భరత్ తెలిపారు. తమ సేవలు ఎప్పటికప్పుడు కొనసాగుతూనే ఉంటాయ న్నారు. అనంతరం మాజీ రాజ్యసభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను మొదటి నుండి ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషిచేసినట్లు తెలిపారు. ఈప్రాంతంలో ఆర్యవైశ్యులను బానిసలుగా చూసేవారన్నారు. దివంగత నాయకుడు రోశయ్యతో కలిసి ఆర్యవైశ్యుల ఎన్నో సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఆర్యవైశ్యులను బానిసలుగా చుస్తున్న వారికి గుణపాఠం చెబుతూ వైశ్యులకు తగిన గౌరవం కల్పించినట్లు గుర్తుచేశారు. చదువుకున్నవారికి ఉద్యోగాలు, చదువులేని వారికి ఉపాధి కల్పించి ఆదుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల ఆస్తులను పలువురు కాజేసేందుకు కుట్రలు చేస్తున్నార న్నారు. అలాంటి వారి నుండి ఆస్తులనురక్షించి ఆర్యవైశ్య కమ్యూనిటి సొంతం చేసేందుకు కృషిచేస్తున్నానే ఉన్నామని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆర్యవైశ్యులందరు ఒక కుటుంబంలా ఉండాలని టీజీ వెంకటేష్ కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిశెట్టి వెంకటేశ ్వర్లు, దేవకి వెంకటేశ్వర్లు, సిద్ద నాగేశ్వర్‌రావు, పెనుగొండ సుబ్బరాయుడు, ఇళ్లూరు లక్ష్మయ్య, టీజీ శివరాజు, అమరవాది లక్ష్మీనారాయణ, కోటా సత్యనారాయణ, రజనీ, శబరి వరప్రసాద్, రాయపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డయేరియా నివారణకు పకడ్బంది చర్యలు చేపట్టండి

- అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టరు, రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో ఎక్కడా అతిసారా కేసులు వ్యాపి ్తచెందకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని రోడ్లు, భవనాలు, మౌలిక వసతుల పెట్టుబడుల శాఖ మంత్రి సంబంధిత అధికారులను అదేశించారు. ఆదివారం జిల్లాకలెక్టరు డా.కె శ్రీనివాసులుతో కలిసి మంత్రి వైద్య ఆరోగ్యం, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్ అదికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అతిసారా కేసుల వ్యాప్తి అరికట్టెందుకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లు నిర్వహించి కమ్యూనికేషన్/స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజం ద్వారా సూక్ష ్మ ప్రణాళికలు రూపొందించి నివారణకు చర్యలుచేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించారు. వచ్చే నెల 1 నుండి ఆగష్టు 31 వరకు డయేరియా నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలుచేపట్టాలని మంత్రి సూచించారు. వివిధ డ్రైన్ల గుండా వెళ్లె తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, ఓహెచ్‌ఎస్ఆర్‌లను కూడ పూర్తిగా తనిఖీ చేసి లికేజీలను నియంత్రించాలని తెలిపారు. తాగునీటి వనరుల్లో నీటి నాణ్యత పరీక్షలునిర్వహించి ఆమేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అదేశించారు. మంచినీటి ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేసి క్లోరినేట్ చేసిన నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అదేశించారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీరాజ్ అధికారులను అదేశించారు. జిల్లా డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అదికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టిసారించాలని మంత్రి అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ మజరా గ్రామమైన చాబోలులో సచివాలయ సిబ్బంది పంచాయితీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిసె ్టంటు, ఎఎన్‌ఎంలు సందర్శించి ముందుగా జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల 8 అతిసారా వ్యాధి కేసులు నమోదు అయ్యాయని మంత్రికి వివరించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ప్రతే ్యక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపటా ్టల్సిందిగా పంచాయితీ అధికారులను అదేశించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. జిల్లాలో 732 ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంకులు 264 జిఎల్‌ఎస్ఆర్ ట్యాంకులు, 778 పిడబ్ల్యుఎస్‌లు, 1158 సిస్టర్న్లు, 5,483 చేతి పంపుల ద్వారా 489 గ్రామ పంచాయితీలకు సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు కలెక్టరు వివరించారు. డయేరియా నియంత్రణపై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడంతో పాటుపెద ్ద ఎత్తున ఐఈసి యాక్టివిటిలను చేపట్టాలని వైద్యాధికారులను అదేశించినట్లు మంత్రికి వివరించారు. దురదృష్టవశాత్తు చాబోలు గ్రామంలో మరణించిన వ్యక్తి మూడు రోజుల క్రితం డయేరియా వ్యాధికి గురయ్యారని...సదరు వ్యక్తి గుండెపోటుతో మరణించినట్లు డాక్టరు దృవీకరించినట్లు మంత్రికి తెలిపారు. అతిసారావ్యాధి ప్రభలి చాబోలులో నాగన్న అనే వ్యక్తి మరణించిన సంఘటన పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యం సురక్షిత తాగునీటి సరఫరా, విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోతులపాడు పంచాయితీ సెక్రెటరీ మంజుల, బన్నూరు గ్రామ పంచాయితీ సెక్రెటరీ సామేల్‌ను సస్పెండ్ చేయడంతో పాటు సంబంధిత ఈఓఆర్డీకి షోకాజ్‌నోటీసలులు జారీచేశామనా ్నరు.

# నియోజకవర్గానికి నిధులిచ్చి ఆదుకోండి

**- సిఎం చంద్రబాబుకు విన్నవించిన రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన నియోజకవర్గమైన మంత్రాలయం నియోజకవర్గానికి నిధులిచ్చి ఆదుకోవాలని మంత్రాలయం టి డిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి సిఎం చంద్రబాబుకు ఆదివారం విన్నవించారు. రాష్ట్ర రాజధాని ప్రాంతమైన అమరావతిలో సిఎంను రాఘవేంద్రరెడ్డిమర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా సిఎంకు దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా మంత్రాలయం నియోజకవర్గంలో స్థానికంగా ఉపాధి లేకపోవడ ంతో అనేకమంది ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నట్లు సిఎం దృష్టికి తెలియజేశారు. అదేవిధంగా తాగు, సాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వలసలు ఆపాలన్నా, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలన్నా నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.. ఇందుకు సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఐటిమంత్రి నారాలోకేష్‌ను కలిశారు.

# టి.డి.పి.నాయకులు హార్షం



**నందికొట్కూరు, జూన్ 23, ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా.బైరెడ్డి శబరి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక కావడంపై నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు హార్షం వ్యక్తం చేశారు. మొదటి సారి నంద్యాల నుండి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచిన శబరికి ఈ అవకాశం దక్కడంతో పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ



**నంద్యాల క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:** ఈనెల 24న సోమవారం నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి ఆర్జీలు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ అధ్వర్యంలో ప్రజాసమస్యలు పరిష్కరించి ఆర్జీల ప్రక్రియను (పిజిఆర్ఎస్) చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, సర్కిల్ అఫీసు మరియు ఎస్‌డిపిఓ, డిఎస్‌పి కార్యాలయం నందు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి..

**- విద్యాశాఖ మంత్రి చర్యలు చేపట్టాలి...**
**- యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**నంద్యాల విద్య, జూన్ 23, ప్రభాతవార్తః** ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను చేర్పించే కృషిచేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. నంద్యాల యూటీఎఫ్ మధ్యతర కౌన్సిల్ సమావేశం పట్టణంలోని పిజి కళాశాలలో జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను వదలి విద్యార్థులు వలస పోతున్నారని వీరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. గత ప్రభుత్వం చేపట్టిన విద్యారంగ సంస్కరణలు నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ప్రధానకారణంగా ఉందని విమర్శించారు. 14 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. 117 ప్రభుత్వ ఉత్తర్వులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గత ప్రభుత్వం అవలంబించిన ఏకపక్ష, అస్తవ్యస్థ విధానాలన్నింటిని రద్దుచేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలు అంటే 1 నుంచి 5 తరగతులు ఉండాలని, ప్రాథమిక విద్య మాతృబాషలోనే ఉండాలని, 6 నుంచి 10 తరగతులను సమాంతరంగా మీడియంలను పునఃప్రారంభం చేయాలని కోరారు. అన్నిరకాల యాప్‌లు, బోధనేతర కార్యక్రమాలు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే సమావేశం నిర్వహించాలనికోరారు. గత ప్రభుత్వం చేసిన అక్రమ బదిలీలన్ని



రద్దుచేయాలని భవిష్యత్తులో చేయబోయే బదిలీల కోసం బదిలీల చట్టం చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు ప్రారంభించాలని, బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని కోరారు. రాబోయే డిఎస్సీ అంప్రెంటిస్ విధానం లేని డిఎస్సీగా ఉండాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ పెడరేషన్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయింది. డిసెంబరులో స్వర్ణోత్సవాలు నిర్వహించబోతున్నామన్నారు. ఈస్వర్ణోత్సవాలు విజయవంతానికి జిల్లాలోని ఉపాధ్యాయులందరు ఆర్థిక, హార్థిక సహకారాన్ని అందించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు సత్యప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ ఏకె సుజాత, వివి రాంమోహన్, శమీమ్ బాను, రామానందకిశోర్, రామకృష్ణుడు, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, అరవింద్, మహమ్మద్ ఖాశీం, యూ దస్తగిరితో పాటు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించిన తెదేపా నాయకులు

**ఆదోని, జూన్ 23, ప్రభాతవార్త**

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు యువ నాయకులు భూపాల్ చౌదరి నియోజకవర్గంలోని బసాపురం ఎస్ఎస్ ట్యాంకును తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాల్ చౌదరి మాట్లాడుతూ లీకేజీ సమస్యలను ఎంత ఖర్చయినా మరమత్తులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించి ఏ లోటు లేకుండా చూస్తామన్నారు. ఆదోని నియోజకవర్గం అభివృద్ధి బాటలో ఉండేటట్లు ముందుండి నడిపిస్తామన్నారు. మునిసిపల్ సిబ్బందితో మాట్లాడి ఇక నుంచి ఎక్కడ కూడా నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నేను మీ అన్న, తమ్ముడిగా ఇంట్లో వాడిగా భేదాభావం లేకుండ పనిచేస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త**



లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కార్పోరేట్ పాఠశాలలో రిజర్వేషన్ కోటలో ఉచిత విద్యను అందించే విదంగా ప్రవేట్ పాఠశాల యాజమాన్యం చొరవ తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రయాణం భద్రమేనా... గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రయాణంను పాఠశాలకు చేరవేసేందుకు కొన్ని ప్రవేట్ పాఠశాలలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకున్నారు. విద్యార్థుల నుంచి అధిక పీజులు వసూలు చేస్తూ ఒక విద్యార్థి చదువు పూర్తి అయ్యేసరికి దాదాపు రూ.40వేలు ఖర్చు వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. సంవత్సరానికి ఇంత ఖర్చు వస్తే పది సంవత్సరాల పాటు ఎలా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులను ప్రవేట్ పాఠశాలకు చేరవేసే బస్సులు కాలం చెల్లినవా లేదా ఏక ఫీట్‌నెస్ లేని బస్సులోనే విద్యార్థుల ప్రయాణం కొనసాగిస్తున్నారా అనే విషయం అధికారులు తనీఖీలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రయాణం భద్రమేనా అంటూ పలు విద్యార్థుల సంఘాలు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యలను ప్రశ్నిస్తున్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చాగలమర్రి ,జూన్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో 2006-2007 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం హెచ్ఎం నళిని ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 40 మంది పూర్వపు విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. 18 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పులకరించిపోయారు. పూర్వపు ఉపాధ్యాయులను, ప్రస్తుత ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వపు ఉపాధ్యాయులు పెద్దయ్య, అగస్టీన్, సుందర్‌రావు, బోస్‌ల మృతికి సంపతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు జాని, జయరాముడు, హేమంత్, రాఘవ, సుబ్బనరసింహుడు, వెంకటేష్, షేక్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పొదుపు సంఘాల మహిళలకు జీవనోపాధులు పెంచుకునే అంశాలపై శిక్షణ

**దేవనకొండ, జూన్ 23, ప్రభాతవార్త**

స్థానిక (వెలుగు)ఎంఎస్ కార్యాలయంలో కర్నూలు సిండికేట్, కెనరా బ్యాంకు వారు పొదుపు సంఘాల మహిళలకు జీవనోపాధులు ఏ విధంగా పెంచుకోవాలి, అదనపు ఆదాయం ఎలా పెంచుకోవాలి అనే అంశాలపై నేటి నుండి శనివారం వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఏపిఎం రమేష్ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామాల్లో పొదుపు సంఘాలలో ఉన్న పది లేక ఇంటర్ లేదా డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న పొదుపు మహిళలు శిక్షణకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రెండు పాస్ ఫోటోలు తీసుకుని రావాలన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత వారికి సర్టిఫికేట్ కూడా ఇవ్వబడుతుందని ఆ సర్టిఫికేట్ ఆధారంగా బ్యాంకులో కొత్తగా లోన్లు కూడా తీసుకునే వెసులుబాటు ఉంటుందని తెలియజేశారు. శిక్షణకు వచ్చేవారు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కచ్చితంగా ఉండాలన్నారు.

# కాషాయ బాహుబలి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ



**పత్తికొండ, జూన్ 23, ప్రభాతవార్త**

కాషాయ బాహుబలి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి కిసాన్ మోర్చ అసెంబ్లీ ఇంచార్జ్ సిసి రంగన్న, మండల అధ్యక్షుడు శంకరయ్యచారి, పట్టణ నాయకులు రామ్మోహన్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజారీడింగ్ రూం నందు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 79వ వర్థంతి పత్తికొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి శంకరయ్య చారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న కలకత్తాలో జన్మించాడని, 1921లో ఆంగ్లంలో పట్టా పుచ్చుకున్నాడని, 1951లో జనసంఘ్ పార్టీ ఏర్పాటు చేశాడన్నారు. అప్పట్లోనే మూడు లోక్‌సభ స్థానాలు గెలిచారన్నారు. అందులో ఒక లోక్‌సభ స్థానం నుండి ఆయన గెలిచారన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జాతీయ వాద నేతలలో ముఖ్యుడన్నారు. ఇప్పటికీ బిజెపికి మూల పురుషుడు ఆయనేనని అన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ కలకత్తా విశ్వ విద్యాలయానికి ఉప కులపతిగా, బెంగాల్ ఆర్థిక మంత్రిగా, నెహ్రూ గవర్నమెంట్‌లో పరిశ్రమల మంత్రిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండి మల్లికార్జున, సీనియర్ నాయకులు పూనా మల్లికార్జున, కోకన్వీనర్ గోవర్ధన్‌నాయుడు, ఓబిసి మండల అధ్యక్షుడు కర్ణం చంద్రన్న, బిజెవైఎం నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



**గడివేముల, జూన్23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో ఆదివారంనాడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మొదట ప్రధానమంత్రి నెహ్రూ హయాంలో కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారన్నారు. ఆ తర్వాత నెహ్రూ సిద్ధాంతాలు నచ్చక ఆర్ఎస్ఎస్ సహకారంతో భారతీయ జన్ సంఘ్ స్థాపించి తర్వాత భారతీయ జనతా పార్టీలో చేరి కీలకమైన సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కాశ్మీర్‌లో ఆయనను అరెస్టు చేసి శ్రీనగర్ సెంట్రల్ జైల్‌లో బంధించారన్నారు. 1953 సంవత్సరం జూన్ 23వ తేదీన ఆరోగ్య సమస్యలతో పాటు గుండెపోటుకు గురై మరణించాడన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బీజేపీ మండల లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, జనసేన మండల నాయకుడు సాయికుమార్, బీజేపీ ఓబీసీ మండల కన్వీనర్, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ పేషిలో కీలక బదిలీ

**కర్నూలు మున్సిపల్, జూన్ 23, ప్రభాతవార్తః**



నగర పాలక సంస్థ మేయర్ పేషిలో కీలక బదిలీ చేస్తు కమిషనర్ భార్గవ్‌తేజ అదేశాలు జారీచేశారు. మేయర్ క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న నాయబ్‌ను నగర పాలక సంస్థ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. అక్కడ కీలకమైన మీడియా, సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించి మీడియా సమన్వయ కర్తగా నియమిస్తు కమిషనరు అదేశాలు జారీచేశారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఎస్టియు ఎనలేని కృషి

**- ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు**




**ఆలూరు, జూన్ 23, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఎస్టియు ఎనలేని కృషి ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు అన్నారు. ఆదివారం కర్నూలు పట్టణంలోని స్థానిక ఎస్టియు సలాంఖాన్ భవన్‌లో జిల్లాస్థాయి ద్వితీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు హాజరై మాట్లాడుతూ సంఘ నిర్మాణం, సంఘంలో నాయకులు వ్యవహరించాల్సిన తీరు, సభ్యత్వ నమోదు, సంతాప తీర్మాణాలు, అధ్యక్షుడు తొలి బలుపులు, నివేదికల సమర్పణ, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్థన్‌లు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కచ్చితంగా నూతన ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో విధాలుగా ఆశలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణకు 2 లక్షలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త**

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరబాద్ వాస్తవ్యులు టి.ఆర్.ఎం.శర్మ కుటుంబ సభ్యులు రూ.2,00,016/-లను విరాళమును ఏఈఓ జి.స్వాములు, పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# గౌరి శంకర్ గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసి తప్పనిసరి



**: ప్రతి గ్యాస్ వినియోగదారులు తప్పని సరిగ్గా సద్వినియోగం చేసుకోండి**
**: గ్యాస్ డెలవరి చేసే వారి దగ్గర ఈకేవైసి చేయించుకోండి**
**: రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత సిలిండర్ లకు అవకాశం**
**: ఈకేవైసి చేయించుకోకపోతే సబ్సిడి పథకాలు అనర్హత**

ఆత్మకూరు జూన్23, ప్రభాతవార్త: గ్యాస్ వినియోగదారులు భారత ప్రభుత్వం అదేశాల మేరకు ఈకేవైసిని తప్పని సరిగ్గా ప్రతి గ్యాస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు గౌరి శంకర్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి గంగాదర్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు ముఖ గుర్తింపు లేదా వేలిముద్ర స్కానర్ ద్వారా ఈకేవైసి పొందాలని వివరించారు. గ్యాస్ వినియోగదారులందరు గ్యాస్ డెలవరి చేసే వారి వద్ద ఈకేవైసి చేయించుకోవచ్చని తెలిపారు. పట్టణంలోని గౌరి శంకర్ గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో గ్యాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులతో వినియోగదారుడు ఈకేవైసి చేయించుకోవచ్చని తెలిపారు. హెచ్‌పి గ్యాస్ వినియోగదారులు వచ్చి మొబైల్ పోన్‌లో అందుకున్న ఓటిపిని అందించడం ద్వారా భద్రత తనీఖీని పొందాలని తెలిపారు. భద్రత తనీఖీకి ఎటువంటి చెల్లింపు అవసరం లేదన్నారు. గడువు ముగిసిన, పనిచేయని సురక్ష గ్యాస్ ట్యూబ్‌ల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా నూతన సురక్ష ట్యూబ్‌లు గ్యాస్ డెలవరి వ్యక్తుల వద్ద, గ్యాస్ మెకానిక్‌ల వద్ద అందుబాటులో ఉంటాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడి గ్యాస్ సిలిండర్‌లను సద్వినియోగం చేసుకోవాలంటే తప్పని సరిగ్గా ప్రతి ఒక్కరు ఈకేవైసిని చేయించుకోవాలని అన్నారు. ఒకవేళ ఈకేవైసి చేయించుకోక పోతే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత సిలిండరుల అర్హతను పొందడానికి కూడా ఈకేవైసి ఉపయోగపడుతుందని అన్నారు. గ్యాస్ వినియోగదారులందరు గౌరి శంకర్ హెచ్‌పి గ్యాస్ ఆపిసు కానీ మీ ఇంటి వద్దకు వచ్చిన గ్యాస్ డెలవరి చేసే వారి వద్ద కానీ ఈకేవైసి తప్పని సరిగ్గా చేయించుకోవాలని తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలో 5 మంది ఉద్యోగులకు పదోన్నతి

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త**



శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో అర్హత కలిగిన వివిధ హోదాలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు పధోన్నతలు కల్పిస్తు అధికారికంగా ఆదివారంనాడు ఉత్తర్వులు అందజేసారు. పదోన్నతలు పోందిన వారిలో వి.వెంకటలక్ష్మి రికార్డు అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా, జి.శ్రీనివాసులు రికార్డు అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ గా, ఎస్.లోకేశ్వరప్ప రికార్డు అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా, కె.అనురాధ రికార్డు అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా, బి.మహేశ్ నాయక్ అటెండర్ నుండి రికార్డు అసిస్టెంట్‌గా మొత్తం 5 మందికి పధోన్నతులు కల్పించడం జరిగింది. తమకు పదోన్నతి కల్పించడంతో ఉద్యోగులు దేవస్థానం కార్యనిర్వహణాదికారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్లకంప చెట్లను తొలగిస్తున్న టీడీపీ నాయకులు



**గోనెగండ్ల జూన్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాలకు వెళ్లే రహదారిపై ఇరువైపుల ఉన్న ముళ్లకంప చెట్లను తొలగించారు. బడి బస్సు తిరుగుతున్న సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలకు ముళ్లకంప వల్ల ఇబ్బంది అవుందని గ్రామస్థులు టీడీపీ నాయకులను కోరారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో ఆదివారం తొలగించారని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్ మాట్లాడుతూ ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామ ప్రజలు ముళ్లకంప చెట్లను తొలించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకోపోవడంతో అయన వెంటనే స్పందించి ముళ్ల కంప చెట్లను తొలగించాలని తెలిపారు. రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్లకంప చెట్లను తొలగించడంతో ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్న పెద్దయ్య, ముల్ల భాషా, ముల్ల అల్లాబకాష్, వీరేష్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**క్రిష్ణగిరి, జూన్23, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు పెనుమాడ గ్రామాల మద్య సమీపంలో ట్రాక్టర్‌పై కట్టెల తీసుకొని రావడానికి వెళ్లి ప్రమాదవశాత్తు జారి పడి ట్రాక్టర్ మీదకు వెళ్లడటంతో వుందన సింకు(42) అనే వ్యక్తి అక్కడి అక్కడే చనిపోయినాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడిది జార్ఖంటు రాష్ట్రంనకు చెందిన హాట్‌గయాసియ జిల్లా జికిలాట గ్రామంనకు చెంది నవాడు ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం గత 5సంవత్సరముల నుంచి క్రిష్ణగిరి మండలంలోని వి జయారెడ్డి అనే అనే క్రాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నాడు. వంట చెరుకు కోసం కట్టెల తీసుకొని రావడానికి వెళ్లి ప్రమాదంలో ఇలా మృతి చెందినాడు. మృతుడి తండ్రి బోకుల్ సింకు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ ఖాజావలీ తెలిపారు

# శ్రీశైల మల్లన్న దర్శించుకున్న తెలంగాణా న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి ఎమ్.జి.ప్రియదర్శిని దంపతులు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో ఈఓ డి.పెద్దిరాజు శ్రీస్వామివారి శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

# పొదుపు సంఘాలను బలోపేతము చేయండి

**కోవెలకుంట్ల, జూన్ 23, ప్రభాతవార్త**



నియోజక వర్గంలో పొదుపు సంఘాలను బలోపనేతము చేసి వారిని అర్థికంగా స్థిరపడే విదముగా చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి సతీమని బిపి ఇందిరమ్మ కోరారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలోని యస్‌టిల నాయకుడు పెనుగొండ రాజశేఖరు దంపతులు అమ్మవారికి పూజలు చేస్తున్న సందర్భముగా బిసి ఇందిరమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్ని అమ్మ వారికి పూజలు చేశారు. ఈసందర్భము రాజశేఖరు కుటుంబానికి బిసి కుటుంబము అండగా ఉంటుందని రాజశేఖరు బిసి కుటుంబ సభ్యుల్లో ఒకరి చెప్పారు. అనంతరము వెలుగు సిబ్బంది ఎపియం గురు స్వామి, సిసిలు గోపాలకృష్ణ, ఇందిరమ్మను కలిసి శుబాకాంక్షలు తెలిపారు. వారిని ఉద్దేశించి ఇందిరమ్మ మాట్లాడుతూ బనగానపల్లె నియోజక వర్గంలో దాదాను అన్ని కుటుంబాలు పొదుపు సంఘాలు ఉన్నారని ఇంకా సంఘాలను బలోపేతము చేయడానికి మీవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని కోరారు.

# మొక్కుతీర్చుకోవడానికి కాలినడకన తిరుపతికి

**కోవెలకుంట్ల, జూన్ 23, ప్రభాతవార్త :**



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజనార్ధనరెడ్డి యంయల్ఎగా గెలువాలని వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్న భక్తులు అదివారము కాలినడకన బయలుదేరారు. సంజామల మండలంలోని బత్తుల వెంకటప్రతాపరెడ్డి ఎన్నికల సమయమంలో బిసి గెలువాలని తిరుపతి దేవుడికి మొక్కుకున్నారు. వారు కోరుకున్న రీతిలో యంయల్ఎతో పాటు ఏకంగా రాష్ట్ర మంత్రి కావడముతో వారు కాలినడకన తిరుపతికి అదివారము బయలు దేరారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త**




శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీసాయి నృత్యకళాశాల మరియు నందికోట్కూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాక్రమంలో మూషికవాహన, అదిగదిగో శ్రీశైలం, హరహర శంభో, నమోనమో నటరాజ, గంగాధరాయ, హిమగిరి తనయ, శివతాండవం, తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# పట్టణ ప్రజలను ప్రబలిస్తున్న విష జ్వరాలు..!?

**: చెత్తచేదారంతో నిండిన ఆత్మకూరు పట్టణం**
**: ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలతో అంటు వ్యాదులు**
**: ప్రభుత్వ కార్యాలయాలు వివిద ప్రధాన రహదారుల మధ్యలో దుర్వాసన**

**ఆత్మకూరు జూన్23,ప్రభాతవార్త:** అతిసార సోకే ప్రమాదం ఆత్మకూరు పట్టణానికి పోంచి ఉందా... ఈ నగరానికి ఏమైంది.. ఒక వైపు విష జ్వరాలు.. మరో వైపు రోడ్లపై చెత్తచెదారం వ్యర్థ పదార్థాలతో నిండిన దుర్వాసన, మురికి కాల్వలో దోమలు మరో వైపు ఆవులు, పందులకు నిలయంగా మారిన ఈ చెత్త కుండిల వద్ద మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకునేనా లేక ప్రబలిస్తున్న విష జ్వరాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేనా అనే విషయం తెలియాల్సి ఉంది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటిలో ఆత్మకూరు మున్సిపాలిటిలో గత కొన్ని రోజుల నుంచి చెత్త వేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో ఎక్కడా పడితే అక్కడ రోడ్లపై చెత్తచెదారం నిండి ఉండడంతో దుర్వాసనతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని 24వార్డుల పరిధిలోని ఎస్పీజిపాలెం, ఎబిఎంపాలెం, రహ్మత్‌నగర్, పోస్టుఆఫిసు, సంత మార్కెట్, లింగాయతీవీది, అర్బన్‌కాలనీ పలు ప్రాంతాలలో ఆపరి శుభ్రంగా ఉండడంతో వివిద కాలనీలో డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వంటి విష జ్వరాలతో వాంతులు, విరేచనాలు నిరశించి పోవడం మంచాలకే పరిమితమవుతున్న చిన్న పిల్లలు, పెద్దలు పట్టణంలో అపరిశుభ్రంగా ఉండ డంతో జ్వరాల భారీన పడి పెద్దలకు నిరశించి పోయో విదంగా దోమకాటుకు గురవుతున్నారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచాల్సిన మున్సిపల్ అధికారులు పట్టణ సమస్యలపై చిన్నచూపు చూడడంతో రోడ్లపై చెత్తచెదారం నిండి దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతి కాలనీలో ఏదిఒక ఇంట్లో విష జ్వరాలతో తలడిలి పోతున్న పిల్లలు పెద్దలు అధికంగా పట్టణ ప్రజలకు అనే వ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉన్న ప్పటికి ప్రస్తుతం వాతవరణ పరిస్థితుల మార్పులచే డెంగ్యూ, టైపాయిడ్, మలేరియా విష జ్వరాలతో అధికంగా పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వ వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స ్పందించి ఆనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను సందర్శించి ప్రతి ఇంట్లో జ్వరంతో బాదపడుతున్న కుటుంబాలకు రక్తనమునా పరిక్షలు వైద్యశాఖ అధికారులు సేకరించి ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై దృష్టి సారించాలని పలు ప్రజా సంఘాల నాయకులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**పాములపాడు, జూన్ 23, ప్రభాతవార్త:** వేంపెంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటిసి, టిడిపి నాయకులు కాంతారెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించారు. ఆదివారం విషయం తెలుసుకున ్న నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డిలు మృతురాలి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే ఇటీవల అనారోగ ్యంతో మృతిచెందిన టిడిపి నాయకులు గాండ్ల కృష్ణుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి కార్యకర్తలకు అండగా ఉండి అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట టిడిపి నాయకులు హరినాథ్‌రెడ్డి, టేకూరి నాగేశ్వర్‌రావు, కంభం మోహన్‌గౌడ్, లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆస్తులకు భంగం కల్గిస్తే చట్టపరమైన చర్యలు..

**– రైల్వే పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించిన రైల్వే ఎస్ఐ..**



**కోసిగి, జూన్ 23, ప్రభాతవార్త**

దేశ సంపదకు మూల కారకమైన రైల్వే సంస్థ యొక్క ఆస్తులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్‌పిఎఫ్ ఎస్ఐ లక్ష్మన్న పేర్కొన్నారు.. ఆదివారం కోసిగిలోని స్థానిక రైల్వే స్టేషన్ అలాగేహల్వీ రైల్వే గేట్ వద్ద, ఎన్‌టిఆర్ కాలనీ సమీపంలో ప్రజలకు రైల్వేల పనితీరులపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగాఆర్పీఎఫ్ ఎస్ఐ లక్ష్మన్న మాట్లాడుతూ రైళ్లపై రాళ్లు వేయటం, దాడులు చేయటం, పట్టాలపై అటు నుంచి ఇటు మనుషులు గానీపశువులు గానీ దాటడం, పట్టాలపై రాళ్లు పెట్టడం వంటివి చేయరాదన్నారు..రైళ్లు అనేవి మనందరి ఆస్తీ అని, రైల్వే సంపదదేశ సంపదన్నారు..ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ప్రయాణం చేయాలన్నారు.. ముఖ్యంగా నడుస్తున్న రైళ్లలో చైన్‌లు లాగడం, కదులుతున్న రైలు నుండి దిగడం లాంటివి చేయరాదన్నారు..ఎవరైన అకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడితే వెంటనే తమకుసమాచారం అందించాలనా ్నరు..ఇటువంటి అనాలోచిత చర్యలకు పాల్పడడం వల్ల మన మండలానికి, గ్రామానికి చెడ్డపేరువస్తుందన్నారు..ఇలాంటి ఆటంకాలు కలిగించే వారిని వారించి చెడు పనులు చేయరాదని పక్కనున్న వారికి తెలియజేయాలన్నారు..ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## కోటపాడు గ్రామంలో ఘనంగా శ్రీచౌడేశ్వరీ అమ్మవారి జ్యోతులు

**కొలిమిగుండ్ల, జూన్ 23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం రాత్రి ఘనంగా జ్యోతులు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్లితే కోటపాడు గ్రామానికి చెందిన వంకం వెంకటేశ్వర్లు లక్షరూపాయలు విలువచేసే కిరిటం సొంత నిధులతో శ్రీశ్రీచౌడేశ్వరీ అమ్మవారికి కిరీటం సమర్పించారు. గ్రామంలో 4 జ్యోతులు వెలిగించి గ్రామ వీధుల్లో అటలాడిస్తు దేవాలయం వద్దకు తీసుకెళ్లి అమ్మవారి గండాదీపం మోసి హారతి సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నట్లు కోటపాడు గ్రామకాపరస్థులు వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వివిఎం చౌడయ్య, సుబ్బరాయుడు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గంగమ్మ జాతరలో ప్రత్యేక పూజలుచేసిన చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

**అవుకు, జూన్ 23, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని తెలుగుపేటలో మత్స్యకారులు ఆదివారం గంగమ్మ జాతరను నిర్వహించారు. ఈజాతరకు ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా గంగమ్మదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారు లకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మత్స్యకారులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొలిమిగుండ్లలో మహిళా ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, జూన్ 23, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా గుడిప్రక్కన ఉన్న కుమ్మరి పెద్ద దస్తగిరి కోడలు ఉరివేసుకొని ఆత్మహత ్య చేసుకున్నారు. విషయం తెలుసుకున ్న కొలిమిగుండ్ల సిఐ గోపినాథ్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ నరసిహులు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## నారా లోకేష్‌ను కలిసిన టిడిపి మండల కన్వీనర్ ఈరన్న

**పెద్దకడుబూరు, జూన్ 23, ప్రభాతవార్త**



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,కాల్వ శ్రీనివాసులును టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న ఆదివారం విజయవాడలో కలిశారు. తమ ప్రాంతము అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని తమ ప్రాంతం నుండి అత్యధిక శాతం వలసలు వెళుతున్నారని సాగు,తాగునీరు ఇచ్చి రైతులు,రైతు కూలీలను ఆదుకోవాలని కోరారు. వివిధ శాఖల్లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపై మంత్రుల ద్వారా తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువగళంలో భాగంగా తమ ప్రాంతానికి వచ్చినప్పుడు అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను మీరు కళ్లారా చూశారని లోకేష్‌కు గుర్తు చేశామన్నారు.

## ఘనంగా డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కర్నూలు విద్య, జూన్ 23, ప్రభాతవార్త:** డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర, మురళి నాయుడు ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్పు గోపాల్, కోడుమూర అసెంబ్లీ కో-కన్వీనర్ లోకేశ్వరయ్య, బిజెపి కోశాధికారి పాల్గొన్నారు. మండల అధ్యక్షులైన సమక్షంలో ఈకార్యక్రమం నిర్వహించారు. మురళీనాయుడు మాట్లాడుతూ "ఒకే జెండా ఒకే రాజ్యాంగం", కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగమని నినదించిన డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ గొప్ప త్యాగధనుడని కీర్తించాడు. నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లో భారతజెండాను ఎగురవేసి ప్రాణత్యాగం చేసిన గొప్పనాయకుడని తెలిపారు. వెల్పుల గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం కొరకు చేసే ముస్లీం ఓటు బ్యాంకు కొరకు దేశ సమగ్రత్తకు ముప్పువచ్చే అంశాల మీద నిర్లక్ష్యదోరణి ఊహించిదని తెలిపారు. డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం దేశంలో ముఖ్యంగా యువతకు తెలియజేయాలని అందుకే ఆయన వర్ధంతిని బలిదాన దివాస్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## చంద్రబాబు పాలనలో రాష్ట్ర భవిష్యత్తు సురక్షితం..

**ఆదోని రూరల్, జూన్ 23, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్ర భవిష్యత్తు సురక్షితమైందని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ మైనార్టీ,దళిత హక్కుల పోరాట యోధుడు,మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫారుఖ్ షుబ్లీని విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిశారు. 2024ఎన్నికల్లో టిడిపి కూటమి విజయం కోసం అహర్నిషలు పోరాడినందుకు షారుఖ్ షుబ్లీని శాలువా,పూలమాలతో సన్మానించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని,కులమతాలకు అతీతంగా ఎంహెచ్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు సేవలందించాలని షారుఖ్ షుబ్లీ దిశానిర్దేశం చేశారు.

## టెక్నికల్ అసిస్టెంట్స్ నూతన కమిటీ ఎన్నిక

**పత్తికొండ, జూన్ 23, ప్రభాతవార్త**



పత్తికొండ డివిజన్-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజిఎస్)లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్ నూతన కమిటీని ఆదివారం స్థానిక సాయిబాబా మందిరంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో అధ్యక్షులుగా మహేష్,ఉపాధ్యక్షుడుగా మారుతి,సెక్రటరీగా బి రాముడు,ట్రెజరరీగా సుధాకర్,జాయింట్ సెక్రటరీగా ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. 9మండలాలకు సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్స్‌ను ఎన్నుకోవడం జరిగింది. పత్తికొండ డివిజన్ ఎన్‌ఆర్‌ఈజిఎస్‌లో పనిచేస్తున్న మహేష్ డివిజన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగన్న,ఉలిగప్ప,కృష్ణమూర్తి,శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు పొందిన వసతి లేదు.. విద్యకు దూరంగా గ్రామీణ విద్యార్థులు..!




**మద్దికెర, జూన్ 23, ప్రభాతవార్త**

ఏపి మోడల్ స్కూల్ నందు నూతనంగా 6వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థినీలకు ఈ ఏడాది హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో అనేకమంది విద్యార్థినీలు అఇష్టంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థులు హాస్టల్ వసతి లేకపోవడంతో అడ్మిషన్ వద్దని వెనుకకు వెళ్లారు.

**ప్రిన్సిపల్ సవిత వివరణ :** ఆరో తరగతి ప్రవేశం పొందిన విద్యార్థినీలకు ఈ ఏడాది వసతి కల్పన లేకపోవడం వాస్తవమే వసతి కల్పన కల్పించాలని విద్యార్థినీలు,వారి తల్లిదండ్రుల తరుపున ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని వారు తెలిపారు.

## బీసీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలి



**కర్నూలు హాస్పిటల్, జూన్ 23, ప్రభాతవార్త:**

బీసిలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రాష్ట్రంలో టిడిపి పెద్ద ఎత్తున ప్రభంజనం సృష్టించిందని జగన్ అనే నరకాసురుని వధించడం జరిగినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. కర్నూలు వైసీపీ అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నట్లు వై నాగేశ్వర్‌యాదవ్ తెలిపారు.

## రాజకీయ కక్షలతోనే పార్టీ కార్యాలయాల కూల్చి వేత

**– వైసీపీ జోనల్ లీగల్ సేల్ ఇంచార్జు ప్రభాకర్**

**కోడుమూరు, జూన్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ కక్షలతోనే వైసీపీ కార్యాలయాలను కూల్చి వేస్తున్నారని జోనల్ లీగల్ సేల్ ఇంచార్జు వైసీపీ నాయకులు లాయర్ ప్రభాకర్ ఆరోపించారు. కోర్టుల అనుమతులు లేకుండా భవనాలను కూల్చి వేసే పనులకు పూనుకోవడం రాజకీయ కక్షలో భాగమేనన్నారు. ఇలాంటి వాటికి టీడీపీ ప్రభుత్వం దిగడం ప్రజాస్వామ్యాన్ని మంట కలిపే చర్యలకు పూనుకోవడం సరైంది కాదన్నారు. తాడేపల్లే,వైజాగ్ ప్రాంతాలల్లో ఉన్న పార్టీ కార్యాలయాలపై కోర్టు పరిధిలో ఉన్న అంశంలో ఉన్నాయని అయితే సిఆర్‌డిఐ అధికారులు కోర్టు ఉత్తర్వులు దిక్కరించి కూల్చి వేయడంపై తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో వైసీపీ పార్టీని దెబ్బతీసే భాగంలోనే ఇలాంటి వాటికి దిగుతున్నారని, భవిష్యత్‌లో కూడా ఇలాంటివి కొనసాగితే దేశంలో ప్రజా స్వామ్యం ఖూనీ చేసే ఆలోచన ఉందనేది స్పష్టమవుతోందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి కుట్ర పూరిత రాజకీయాలను మానుకోక పోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తో ్తందని సూచించారు.

## వెలుగోడులో బిదాన్ దివస్



**వెలుగోడు, జూన్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యాంప్రసాద్‌రెడ్డిముఖర్జీ వర్ధంతి సంధర్భంగా ఆయనను స్మరించుకుంటు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతు 1901 జూలై నెలలో జన్మించిన శ్యాంప్రసాద్‌రెడ్డి ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని,1951లో భారతీయ జనసంఘ పార్టీని స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ హిందీ జాతీయవాదాన్ని ప్రగాడంగా విశ్వసించాడని, కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా 33 ఏడేళ్ళ వయస్సులోనే పనిచేసి ప్రపంచ ఖ్యాతిగడించాడని ఆయన తెలిపారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేయాలని కాశ్మీర్‌లో నిరాహార దీక్ష చేయడానికి బయలుదేరి వెళ్ళగా ఆయనను నిర్భంధించి గుడిసెలలో పెట్టారని విడుదల చేయక ముందే ఆయన మృతి చెందాడని దీనిపై పలుఅనుమానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు జిల్లా కార్యదర్శి నూలు నాగేశ్వరరావు, ఉపాధ్యాక్షులు లబ్బిమధు, గౌడ్, పురుషోతత్తం, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి జూనియర్స్ ఉషూ ఎంపిక పోటీలు



**కర్నూలు హాస్పిటల్, జూన్ 23, ప్రభాతవార్త:**

ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లాస్తాయి జూనియర్స్ ఉషూ ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోమియోపతి వైద్యులు డా.కె భాస్కర్‌రెడ్డి హాజరయి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు ఉషూ మార్షల్స్ ఆర్ట్స్‌ను అభ్యసించాలని శరీర ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఈక్రీడ ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు ఉషూ క్రీడను ప్రోత్సహించాలని చైనీష్ మార్షల్ ఆర్ట్స్‌గా గుర్తింపు పొందిన ఉషూ క్రీడను మన కర్నూలులో అభ్యసించడం చాల సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉషూ క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలో ్ల 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28,29 తేదిల్లో రాజమండ్రిలోని జరిగే రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో పాల్గొంటారన్నారు. వైస్ ప్రసిడెంట్ టి కృష్ణ, పీఈటి నాగరాజు, మాస్టర్స్ చిన్న శ్రీనివాసులు, సుధాకర్, అమితేశ్వర్, పావని తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్‌రెడ్డి ముఖర్జీకి ఘన నివాళీలు



**నందికొట్కూరు, జూన్ 23, ప్రభాతవార్త:** భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాకుడు డాక్టర్. శ్యాంప్రసాద్‌రెడ్డి ముఖర్జీ 79వ వర్ధంతి సంధర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఆదివారం స్తానిక శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు శ్యాంప్రసాద్‌రెడ్డి ముఖర్జీ గొప్ప పార్లమెంటేరియన్ అని జనసంఘ్ పార్టీ స్తాపకుడు ఇప్పటికి బిజెపికి మూలపురుషుడు అని, కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా, బెంగాల్ ఆర్థిక మంత్రిగా భారతదేశానికి నెహ్రు ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా దేశానికి సేవలు అంధించారని,ఒక దేశానికి ఇద్దరు ప్రధాన మంత్రులు, రెండు రాజధానులు కాశ్మీర్‌కు 370 ఆర్టికల్ నచ్చక ప్రభుత్వం నుండి బయటికి వచ్చి పార్టీపెట్టాడని ఆయన తెలిపారు.అప్పటి ప్రభుత్వం ఆయనను భంధించి జైళ్ల పెట్టగా మృతి చెందాడని మృతిపై అనేక అనుమానాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రుడు, కృష్ణయాదవ్, వేంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, అశ్వీనికుమార్, బాస్కర్‌రెడ్డి, హారికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే 10.బొల్లవరం గ్రామంలో డా.వీరం మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

## పార్లమెంటులో టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్‌గా డా.బైరెడ్డి శబరి

**కర్నూలు విద్య, జూన్ 23, ప్రభాతవార్త:**



పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ డిప్యూటి ఫ్లోర్ లీడర్‌గా నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డా.బైరెడ్డి శబరిని నియమించడం పట్ల టిడిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు యన్ వెంకటరామరాజు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోతులపాడు సర్పంచ్‌పై క్రిమినల్ కేసు,చెక్ పవర్ రద్దు- ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, జూన్ 23 ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలం పోతులపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పల్లె నిర్మలమ్మపై క్రిమినల్ కేసు, చెక్ పవర్ రద్దు చేసేందకు చర్యలు చేపట్టాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఎంపిడిఓ నూర్జహాన్‌ను అదేశించారు. చాబోలు గ్రామంలో అతిసారతో మ ృతి చెందిన నడిపి నాగన్న కుటుంబాన్ని అదివారం ఉదయం టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో అతిసార బాద్యత కుంటుబాలను సందర్శించి వారి అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారు వైద్యశిబిరాన్ని సందర్శించారు. అతిసార బారిన పడి చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాదికారులను ఎమ్మెల్యే అదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికార పార్టీని అడ్డుపెట్టుకుని అధికారులతో కుమ్మకై గ్రామంలో పారిశుధ్యం పనులు చేయకుండా సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. సర్పంచులు, కార్యదర్శులు పారుశుద్ధ్యం పనులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. అతిసారతో మ ృతి చెందిన నాగన్న కుంటుంబాన్ని ప్రభుత్వం తరుపున అర్థిక సాయం అందించి అదుకుంటామన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో చాబోలు గ్రాస్థులకు ఒక్కోక్క కుటుంబానికి 2 సెంట్ల స్థలం మంజూరు చేయిస్తామని అయన హామీ ఇచ్చారు. వైద్యసిబ్బంది పనితీరు బాగుందని ఎమ్మెల్యే సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరణ,అర్‌బిఎస్‌కె జిల్లా కోఅర్డినేటర్ కాంతారావు నాయక్, తహాశీల్ధార్ బాబు రాజేంద్ర ప్రసాదు, టిడిపి నాయకులు గిరీశ్వరరెడ్డి, సీనియర్ డిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాదజరెడ్డి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, పరమేశ్వరరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, శోంటి రవికాంత్, బాబు, సుధాకర్,జంగాల పెద్దన్న, నారాయణరెడ్డి, మహబూబ్ వుశేన్, ఉశేనయ్య, లక్ష్మన్నగౌడు, వీరీరెడ్డి, క ృషాణరెడ్డి, సిపిఐ నాయకులు రమేష్, బిఎస్‌పి నాయకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# టిడీపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా డాక్టర్ బైరెడ్డి శబరి



**పగిడ్యాల, జూన్ 23,ప్రభాతవార్త**

నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి టిడీపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా డాక్టర్ బైరెడ్డి శబరి నియామకంపట్ల నంద్యాల పార్లమెంటు పరిధిలోని టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి అభిమానులు అదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడీపి నాయకులుజయరాఘవనాయుడు, పెద్దేటి స్వామిరెడ్డి, డాక్టర్ కరేంభాష, జలాల్, జగదీశ్వరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం పార్టీకార్యాలయంలో పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్లమెంటు నేతగా శ్రీకృష్ణదేవరాయలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా డాక్టర్ బైరెడ్డి శబరి, మిగతాపార్లమెంటు సభ్యులకు వివిధహోదాలలో నియమించారన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలుగా ప్రథమ మహిళగా డాక్టర్ బైరెడ్డి శబరిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల వారు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఢిల్లీలో ఉపరాష్ట్రపతి కలిసిన డాక్టర్ బైరెడ్డి శబరి :** ఢిల్లీలో ఆదివారం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ను నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర బైరెడ్డి శబరి కలిశారు. అమె వెంట బైరెడ్డి శబరి తల్లి బైరెడ్డి భారతి, బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బైరెడ్డి శేర్వాణి, డాక్టర్ శివశరణ్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం డాక్టర్ శబరి పార్లమెంటు సభ్యురాలుగా ప్రమాణస్వీకారంచేస్తున్న నేపథ్యంలో బైరెడ్డి శబరికి టిడిపి నాయకులు జయరాఘవనాయుడు, పెద్దేటి స్వామిరెడ్డి, డాక్టర కరేంభాష, జలాల్, జగదీశ్వరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రానికి పరిశ్రమలు రాబోతున్నాయి..

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, జూన్ 23, ప్రభాతవార్తః** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు సిద్దంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలు టీజీ లక్ష్మీ వెంకటేష్ వాసవీ వైశ్య హాస్టల్ నూతన ప్రారంభోత ్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర ్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రజలకు మంచిచేస్తారన్న నమ్మకంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తనకు మంత్రి పదవి ఇచ్చారని పేర్కొన్నారు. సరైన నాయకత్వం లేక గడిచిన ఐదేళ్ళల్లో రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని మంత్రి చెప్పారు. వారందరితో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఇక కర్నూలులో ఉన్న ఇండస్ట్రీయల్ జోన్‌కు పరిశ్రమలు తీసుకువచ్చేలా కృషిచేసా ్తమన్నారు.తనను ఆశీర్వదించడానికి వచ ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే కోట్ల పర్యటన



**బేతంచెర్ల ,జూన్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకునేందుకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి సోమవారం పర్యటించనున్నట్లు టీడీపీ నాయకులు ఆదివారం తెలిపారు. పట్టణంలోని సంజీవనగర్, హనుమాన్‌నగర్ కాలనీల్లో ఉదయం 7గంటల నుండి పర్యటన ప్రారంభించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని వారు తెలిపారు. అలాగే సాయంకాలం గోరుమానుకొండ, సీతారామాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావాలని వారు కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏరువాక పౌర్ణమి సంబరాలు



**పెద్దకడుబూరు, జూన్ 23,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బసలదొడ్డి, చిన్నతుంబళం, కంబలదిన్నె గ్రామాల్లో ఆది వారం ఏరువాక పౌర్ణమి సంబరాలు వైభవంగా జరి గాయి. బసలదొడ్డి గ్రామా నికి చెందిన యువకులు పరుగు పందెం పోటీల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆదోని,మాధవరం ప్రధాన రోడ్డుపై చిన్నతుంబళం క్రాస్ నుండి గ్రామ చావడి వరకు పాల్గొన్నారు. ఈ పరుగు పందెం పోటీల్లో గ్రామానికి చెందిన అయ్యప్ప కుమారుడు వీరేంద్ర అనే యువకుడు విజేతగా నిలిచాడు. మేళతాళాలతో యువకుల్ని గ్రామంలో ఊరేగిస్తూ ఇంటికి తీసుకెళ్లారు. అలాగే గ్రామానికి చెందిన కమ్మలదిన్నె రామలింగప్ప ఎద్దుల గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పందెంలో విజేతగా నిలిచాయి. ఆ ఎద్దులను చూడడానికి భారీ సంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చారు. ఎద్దులను ఊరేగిస్తూ రైతు ఇంటికి తీసుకెళ్లారు.చిన్నతుంబళం గ్రామంలో యువకులు పరుగు పందెం,బరువు ఎత్తే పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన యువకులను గ్రామ పెద్దలు అభినందించారు. పోటీల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## ఆలూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం..!

**– ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్**



**ఆలూరు,జూన్ 23,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆలూరు నియోజకవర్గ సమస్యల గురించి సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాలస్వప్నమైన వేదావతి ప్రాజెక్టు,నగరడోన రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని అలాగే వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో వలసలు తగ్గించాలని,ముఖ్యంగా తాగు,సాగునీటి సమస్యను తీర్చాలని విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలూరును అన్ని విధాల అభివృద్ధి చేద్దామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# కిందపడి ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..!

**మద్దికెర,జూన్ 23,ప్రభాతవార్త**



మద్దికెర,బురుజుల గ్రామాల మద్య రోడ్డు విచ్ఛిన్నంగా ఉంది. కింద పడి ప్రాణాలుపోతున్నా పట్టించుకోరా అని మద్దికెర మండల సిఐటియు నాయకుడు రాముడు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో పత్తికొండ నుండి బురుజుల వరకు డబుల్ రోడ్డు వేసి ప్రమాదాలను నివారించడం జరిగిందన్నారు. బురుజుల నుండి మద్దికెర వరకు 8కి.మీల మేర రోడ్డు గతంలోనే నిలుపుదల అయ్యిందని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ రోడ్డుకు లక్షలు వెచ్చించి నాసిరకంగా ప్యాచ్ వర్క్ మాత్రమే చేయడం జరిగిందన్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి బురుజుల రోడ్డు బాగోలేదని అనేకమార్లు పెరవలి రోడ్డు వెంబడి మద్దికెరకు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందేనని రోడ్డు వేయకుండ ఇతర దారిలో చేరుకోవడం ఏమిటని, మద్దికెర నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ రోడ్డు వెంబడి కిందపడి లేచి ప్రయాణించాల్సి వస్తుందని ప్రస్తుత నూతన ప్రభుత్వ హయాంలోనైనా ఈ రోడ్డును బాగుపరచి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

## శ్రీమఠంలో కిక్కిరిసిన భక్తులు

**- క్యూలైన్‌లో వేచివున్న భక్తులు - భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి**



**మంత్రాలయం,జూన్ 23, ప్రభాతవార్త:**


దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది.శ్రీమఠం పరిసరాలు,పరిమళ ప్రసాద కౌంటర్లు,అన్నపూర్ణ భోజనశాల, తుంగభద్ర నదీతీరం తదితర ప్రాంతాలు అధిక సంఖ్యలో భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు గంటల తరబడి క్యూలైన్‌లో వేచివుండి స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఏపితో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి దర్శనార్థమై తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## సందడే సందడి..

- **కోసిగి కొండల్లో కోలాహలం..**
- **తిమ్మప్ప కొండపై ప్రజల సందడి..**
- **ఈ కొండను ఎక్కితే తిరుమల కొండను ఎక్కినంత అనుభూతి..**
- **ఏరువాక పౌర్ణమి మరుసటి రోజు సంబరాలు..**



**కోసిగి, జూన్ 23, ప్రభాతవార్త :** కొండ మీద చందమామ..కొండ నెక్కిగలవా ఓ నరహరా పుట్టలెక్కగలవా..అంటూ పాడుకునే రీతిలోనే కోసిగి కొండల్లో కూడాకోలాహలం మొదలైంది.. కోసిగిలో ఎంతో ఎతైన తిమ్మప్ప కొండపైకి ఎక్కి ప్రజలు ఆదివారం సందడి చేసారు.. గ్రామానికి మధ్యలో తలమాణికంగా నిలిచిన కోసిగి తిమ్మప్ప కొండలో కొలువు తీరిన గ్రామస్తులకు అత్యంత భక్తి దైవమైన కోసిగయ్య అంటే ఆంజినేయ స్వామిని దర్శించుకునేందుకు దాదాపు 500 మీటర్ల ఎత్తులో ఉన్న కొండపైకి ప్రజలు తండోప తండాలుగా వెళ్లారు..దీంతో కొండ మొత్తం జనసంచారంతో నిండి పోయింది..మృగాల సంచారం అసలు కనిపించలేదు..దీంతో భక్తులు స్వేచ్ఛగా తిరిగారు..ఏరువాక పౌర్ణమి మరుసటి రోజైన కరి పండుగను పురస్కరించుకుని ఈ కొండపైకి కుటుంబ సభ్యులతో సహా అందరూకొండను ఎక్కేందుకు ప్రయత్నిస్తారు.. జీవితంలో ఒక్కసారైన ఈ కొండను ఎక్కి అక్కడ కొలువైన ఆంజినేయస్వామిని దర్శించుకునేందుకు గ్రామస్తులు ప్రయత్నిస్తుంటారు.. ఇక ఉదయం నుంచే కొండపైకి వెళ్లేందుకు గ్రామ ప్రజలు ఉవ్విళూరుతారు..కొండపై వెలసిన తిమ్మప్ప(ఆంజినేయ)స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలునిర ్వహించి సంబరాలు చేసుకుంటారు.. కోసిగి రేణుక యల్లమాంబ దేవాలయ ప్రాంగణం నుండి సందడిగా ప్రజలు ఉత్స హాన్ని నిర ్వహిస్తారు.. ముఖ్యంగా యువతీ, యువకులు ఎంతో ఉల్లాసంతో ఈ కొండను ఎక్కడంతో పాటు కొత్తగాపెళ్లైన దంపతులు సైతం ఈ కొండను ఎక్కుతారు.. అంతేకాక కొండను ఎక్కేందుకు పందెలను కూడా వేసుకుని ఎక్కిదిగుతుంటారు..ఈ సందర్భంగా కొండపై విద్యుత్ సదుపాయం కల్పించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా గ్రామ పెద్దలు సదుపాయాలు ఏర్పాటు చేసారు.. కొండను దిగిన తరువాత గ్రామంలోని దేవతలను సందర్శించి ఎద్దులపరుగు పందెలను నిర ్వహిస్తారు.. యువకులు పెద్ద పెద్ద రాళ్ల గుండ ్లను ఎత్తేందుకు పోటీ పడ్డారు.. ఈ కొండను ఎక్కితే కలియుగ దైవం శ్రీవెంకటేశ ్వరుడు వెలసిన తిరుమల కొండను ఎక్కినంతగా అనుభూతి చెందుతారు.. అంతేకాకకోసిగిలోని తిమ్మప్ప కొండను ఎక్కిన భక్తులు తిరుమల కొండను సునాయసనంగా ఎక్కుతారని భక్తుల విశ్వాసం..ఇక ఈ కొండ ఎతైన ప్రదేశం అయినప్పటికీ ఇక్కడికి వచ్చే వారికి తినుబండారాలను వ్యాపారస్తులు అమ్ముతుంటారు.. కొండపైకి తినుబండారాలను తీసుకెళ్లి భక్తులకు అందుబాటులో ఉంచుతారు.. సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్స హంగాకొండపైనే ఉంటూ వేడుకలను చేసుకుని కిందికి దిగుతారు..



## బెలుం గ్రామ పూజల్లో పాల్గొన్న మంత్రి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి



**కొలిమిగుండ్ల, జూన్ 23, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో ఆదివారం మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి గంగాభవానీ అమ్మవారి ప్రతిష్ట 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈమె వెంట గ్రామ టిడిపి నాయకులు పోతిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, తపాలు ఉశేని, మరియు గ్రామంలోని టిడిపి నాయకులు, యాదవులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గ ్గన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**- పరుగుపందెం పోటీలు నిర్వహణ - విజేతలను అభినందించిన సర్పంచ్**



**మాలపల్లిమంత్రాలయం,జూన్ 23,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామ ప్రజలు కులమతాలకతీతంగా ఈ పర్వదినాన్ని నిర్వహించుకున్నారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో పరుగుపందెం,వెయిట్ లిఫ్టింగ్ తదితర పోటీలు నిర్వహించారు.సుమారు 6 కి.మీ పరుగుపందెంలో గ్రామానికి చెందిన గువ్వల భీమేష్,వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రామకృష్ణలు విజయం సాధించారు.విజయం సాధించిన ఇద్దరు యువకులను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఊరేగించారు.అనంతరం సర్పంచ్ సీతారామిరెడ్డి ఇద్దరు యువకులను దుశ్శాలువా,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఇద్దరికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీరప్ప,గుండాల ఈరన్న,హుసేని,సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

**– ప్రత్యేక పోర్టల్‌తో అనుసంధానం**




**నంద్యాల విద ్య, జూన్ 23, ప్రభాతవార్తః**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికి ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని నూతన ఎన్డియే ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ఇంధనశాఖ ఉత్తర్వులు జారీచేయనుంది. ఈయొక్క విద్యాసంస్థలన్నింటికి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో సర్కార్ బడులు, కళాశాలలు కరెంటు బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సర్కార్ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రాష్ట్ర విద్యుత్ పంపిణి సంస్థ (డిస్కం)లు ప్రతే ్యక అన్‌లైన్ వెబ్‌పోర్టల్‌ను రూపొందించనున్నాయి. విద్యాసంస్థలు ఏ శాఖ పరిధిలోకి వస్తే ఆ శాఖ హెచ్‌ఓడి విభాగాధిపతికి ఆ పోర్టల్‌ను లాగిన్ చేసే సదుపాయం కల్పిస్తారు. అవసరాని ్న బట్టి అయా విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలన్న, నిలిపివేయాలన్న హెచ్‌ఓడిల అధీనంలో ఉంటాయి. ప్రతినెల క్రమం తప్పకుండా మీటర్ రీడింగ్ చూసి ఇంచార్జ్ అధికారికి బిల్లులు జారీచేస్తారు. ఉచిత విద్యుత్ దుర్విని యోగం కాకుండా అరికట్టేందుకు ప్రతే ్యక చర్యలు తీసుకుంటారు. విద్యాసంస్థల విద్యుత్ వినియోగం, బిల్లులు, చెల్లింపులు, బకాయిల వంటి సమాచారాన్ని వెబ్ పోర్టల్‌లో చూసుకోవడానికి వీలు ఉంటుంది. ఈనివేదికలు అన్‌లైన్‌లో పెట్టనున్నారు. విద్యుత్ బిల్లులు చెల్ల ్లించడానికి వీలుగా పోర్టల్‌ను రాష్ట్ర ఆర్థికశాఖతో అనుసంధానం చేయనున్నట్లు ఇంధనశాఖాధికారులు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు వసతులు, స్పెషలిస్టులను పెంచాలి

**– రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు విన ్నవించిన ఎమ్మెల్యే పార్థసారథి**



**ఆదోని,జూన్ 23,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రికి అదనపు నిధులు ఇవ్వాలని,తల్లి,పిల్లల హాస్పిటల్‌లో వసతులు, స్పెషలిస్టులను పెంచాలని ఎమ్మెల్యే పార్థసారథి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి విన్నవించారు. ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు ఎమ్మెల్యే పార్థసారథి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందని నిధుల కొరత వల్ల ఆలస్యం అవుతుందని మెడికల్ కాలేజీ నిర్మాణం వేగవంతం చేసి ఈ ఏడాది కాలేజీ అడ్మిషన్ల కొరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని,మెడికల్ కౌన్సి ల్‌లో అడ్మిషన్ల కొరకు సిఫార్సు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాలు,సౌకర్యాలు తగినంతగా లేవని చుట్టుపక్కల 100కి.మీల నుంచి ఎంతోమంది బాలింతలు,గర్భిణులు,పిల్లలు ఆసుపత్రికి వస్తుంటారని తగినన్ని వసతులు,సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున అదనపు సౌకర్యాలకు నిధులు సమకూర్చాలని ఆయన కోరారు.

# ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులకు.. నిలయంగా నల్లమల అడవులు

**: శిక్షణ అధికారులకు అందుబాటులో ఉన్న పర్యావరణం, వన్యప్రాణి సంరక్షణ**

**: శిక్షణ ఐఏఎస్ అదికారుల సందర్శనకు దేశానికే ఆదర్శం**



**ఆత్మకూరు జూన్23,ప్రభాతవార్త:** ఇండియా సర్వీసు శిక్షణ అధికారులకు నల్లమల అడవులు నిలయంగా మారిందని చెప్పవచ్చు. ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తప్పని సరిగ్గా ఈ అడవులను సందర్శించి ఇక్కడా ఉన్న ఎన్నో ప్రయోగాత్మకంగా ఉన్న చరిత్రలను కనుకోవాల్సి న ఎన్నో విషయాలు, వింతలు చూసేందుకు ఇరు రాష్ట్రాల అధికారుల చూపులు మన ప్రాంతం వైపు ఉందని చెప్పవచ్చు. పెద్దపులుల అభయారణ్యం లో మూడు శాఖల అధికారుల పర్యటన కొనసాగించేందుకు ఈ ప్రాంతం ఎంతో అరుదైందిగా ఉందని గుర్తించ వచ్చు. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో గత రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డిలు శిక్షణ ఐఏఎస్‌ల బృందంను కలిసి నల్లమలలో ఉన్న అడ్మిస్ట్రేషన్, అటవీ విస్తీర్ణం, పెద్ద పులి మనుగడ, పర్యావరణం, వన్యప్రానుల సంరక్షణ తదితరుల అంశాలపై వివరించారు. 2023 బ్యాచ్ ఐఏఎస్ శిక్షణ బృందం బైర్లూటి, నల్లమల అటవీ ప్రాంతంలో పర్యవేక్షించారు. ఈ పర్యటన ఏపి దర్శన్ పోగ్రామ్ క్రింద నాగార్జునసాగర్, శ్రీశైలం, పెద్దపులుల అభయారణ్యం పై ప్రాజెక్టు రిపోర్టు




తయారు చేసేందుకు ఈ ప్రాంతంను సందర్శించారు. నల్లమలలో ఎన్నో సంవత్సరాల నుంచి అడవులో జీవనం కొనసాగిస్తున్న చెంచు గిరిజనుల జీవన విదానం వారి ప్రణాళికలు, ఉత్పత్తులపై వారి స్థితిగతులపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. నల్లమలలో నాగులూటి రేంజ్‌లో ఏకో టూరిజంలో విడిది కేంద్రంగా ఏర్పాటు చేసిన కాటేజిలలో ఐఏఎస్‌లకు శిక్షణ నిర్వహించారు. జంగిల్ సపారి ద్వారా నల్లమల అందాలను తిలకించారు. శిక్షన ఐఏఎస్ అధికారులు నల్లమలలో ఉన్న ఎన్నో విషయాలపై ప్రత్యేక రిపోర్టును తయారు చేయడంతో ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ కేంద్రం నల్లమల అడవులోనే మొదటి స్థానంలో నిలచిందని చెప్పవచ్చు. పర్యావరణం వన్యప్రానుల సంరక్షణ పై దేశ వ్యాప్తంగా ఇండియన్ సర్వీసు అడ్మిస్ట్రేషన్ శిక్షణ కేంద్రానికి నిలయంగా నల్లమల అడవులు ఉండడంతో నేడు దేశానికే ఈ ప్రాంతం ఆదర్శంగా నిలచిందని చెప్పవచ్చు.